**రాస్ – ఆచార్య రంగా కృషి విజ్ఞాన కేంద్రము**

**కరకంబాడి పోస్టు, రేణిగుంట మండలం – 517520**

**చిత్తూరు జిల్లా**

**నువ్వుల'పంట సాగు (ఒక ఎకరాకు)**

| | | |
|---|---|---|
| ముదుగునీరు నిలవని తేమ నిలిచే తేలిక నేలలు బాగా అనుకూలము | | |
| 1 | నేలను వేసవిలో రెండు మూడుసార్లు దున్ని గుంటకతో చదును చేయాలి | |
| 2 | దుక్కిలో | పశువుల ఎరువు/కంపోస్టు – 3 టన్నులు |
| 3 | విత్తేటప్పుడు | యూరియా – 17 కిలోలు, సూపర్ ఫాస్పేటు – 150 కిలోలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ – 27 కిలోలు.<br>భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులను వాడితే మంచిది. |
| 4 | రకాలు | గౌరి (85–90 రోజులు), మాధవి (70–75 రోజులు), యలమంచలి – 11 (80–85 రోజులు) |
| 5 | విత్తన మోతాదు | ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనానికి మూడింతల ఇసుక కలిపి గొర్రుతో వరుసల్లో విత్తుకోవాలి |
| 6 | విత్తన శుద్ధి | విత్తడానికి 24 గంటల ముందు విత్తనశుద్ధి చేసుకోవాలి. 3గ్రాముల మాంకోజెబ్ లేదా ట్రైకోడెర్మావిరిడి – 4 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తు కోవాలి. |
| 7 | విత్తే సమయం | ఖరీఫ్‌లోనైతే మే – జూన్ మాసాలు;<br>వేసవికైతే జనవరి 2–3 వారాలు |
| 8 | విత్తు దూరం | వరుసల మధ్య: 30 సెం.మీ మొక్కల మధ్య: 10 సెం.మీ |
| 9 | నీటి యాజమాన్యం | విత్తిన వెంటనే తడి ఇవ్వాలి. పూత, కాయ అభివృద్ధి మరియు గింజకట్టు దశలలో తడులు తప్పక ఇవ్వాలి. |
| 10 | రసాయనాలతో కలుపు నివారణ | అలాక్లోర్ 4 మి.లీ లీటరు నీటికి విత్తిన వెంటనే లేదా రెండవరోజున పిచికారి చేయడం ద్వారా కలుపును నివారించవచ్చు. |
| 11 | విత్తిన 15 రోజులకు | కుదురుకు ఒక్కో మొక్కనుంచి మిగిలిన మొక్కలను తీసివేయాలి. |
| 12 | పంటనాశించే పురుగులు మరియు తెగుళ్ళు | |
| | బీహారీగొంగళి పురుగు, ఆకుముడుత మరియు కాయతొలుచు పురుగు, పచ్చదీపపు/త్రిప్స్, నల్లి, కోడు ఈగ పురుగులు ముఖ్యమైన పురుగులు.<br>వేరుకుళ్ళు, కాండం కుళ్ళు, వెర్రి తెగులు, బూడిద తెగులు ముఖ్యమైన తెగుళ్ళు. | |
| 13 | పంటకోత | |
| | ఆకులు పసుపు రంగుకు మారి రాలటం ప్రారంభమైనప్పుడు, 75 శాతం కాయలు లేత పసుపు వర్ణానికి వచ్చినప్పుడు పైరుకోయాలి. కోసిన పంటను కట్టలుగాకట్టి తలక్రిందులుగా నిలబెట్టాలి. 5–6 రోజులు ఎండిన తర్వాత కట్టెలతో కొట్టి నూర్పిడి చేయాలి. | |